

# సూర్య

www.suryaa.com


19వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,9 ఫిబ్రవరి 2026

8 పేజీలు


# ‘స్థానిక’ ఎన్నికల సందడి!






**- గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలకు కసరత్తు ప్రారంభం**

**- రాజకీయ పార్టీల్లో గుసగుసలు ?**

**ఏలూరు,ఉమ్మడి ప.గో.జిల్లా సూర్య బ్యూరో :** రాష్ట్రంలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు కదలికలు వచ్చాయి. ఇంతకాలం స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయా? లేదా ? అనే మీ మాంస ఏర్పడిన పరిస్థితులలో రాష్ట్ర ఎన్నికలసంఘం ఎన్నికల నిర్వహణ వైపు దృష్టి సారించడంతో అటు గ్రామాలలో,ఇటు పట్టణాలలో రాజకీయ సందడి వాతావరణం ప్రారంభమైంది. గ్రామపంచాయితీ ఎన్నికల కోసం ఓటర్ జాబితాలు సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం, రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన వార్డు వారీ ఫోటో ఓటరు జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది.ఈ ఏడాది జనవరి 1ని అర్హత తేదీగా తీసుకుని అసెంబ్లీ ఓటరు జాబితాలను ఆధారంగా చేసుకుని ఈ జాబితాలు తయారు చేయాలని, సిద్ధమైన ఓటరుజాబితాలను మార్చి9న ప్రచురించనున్నామని ఎన్నికల సంఘం పేర్కొంది.గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ దృష్ట్యా ఈ ప్రక్రియ చేపట్టబడుతున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది.ఏపీలో మున్సిపల్ ఎన్నికల దిశగా ఎన్నికల సంఘం అడుగులు వేసింది. మార్చి 9న ఓటర్ల జాబితా విడుదల చేస్తామని ప్రకటించింది.రాష్ట్రంలో మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. వార్డుల వారీగా ఫోటోలతో కూడిన ఓటర్ల ముసాయిదా జాబితా ప్రచురణకు షెడ్యూల్‌ను ఖరారు చేస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. మార్చి9,2026న రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు,

- తరువాయి 2లో..

# ఏడాదిన్నర పాలనలోనే ఎన్నో విజయాలు

- రూ.40కోట్లతో ఆగిరిపల్లి మండలంలో 45కి.మీల బి,టి,రోడ్ల పనులు
- రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడి





**నూజివీడు,మేజర్‌న్యూస్ :** నూజివీడు పట్టణంతో అనుసంధానం చేస్తూ నియోజకవర్గములోని అన్ని మండలాల్లో బి,టి,సి,సి, రోడ్లు ఇప్పటికే మునుపెన్నడూ లేని విధంగా రహదారులు నిర్మించిన రాష్ట్ర గృహ నిర్మాణ ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి. మరో అడుగు ముందుకేసిఅభివృద్ధిలో రారాజుగా నిలిచారు.ఆగిరిపల్లి మండలంలో సుమారు.రూ.40కోట్లతో45 కిలో మీటర్లు బి,టి,రోడ్లు నిర్మించడానికి కంకణం కట్టారు. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యి శరవేగంగా పనులు చేపడుతున్నారు. అడవి నెక్కలం నుండి ఆగిరిపల్లి వరకు.ఆగిరిపల్లి నుండి రావిచర్ల అడ్డరోడ్డు వరకు. ఆగిరిపల్లి నుండి చొప్పరమెట్ల,ఈదురగూడెంవరకు.వట్టిగుడిపాడు రామన్నగూడెం మీదగా నూజివీడు రాజీవ్ సర్కిల్ వరకూ రహదారుల పనులు ప్రారంభించి శరవేగంగా పూర్తి చేసి ప్రజలకు అంకితం చేసి నూజివీడు అభివృద్ధికి ఇటు నూజివీడు పట్టణ అభివృద్ధికి అహర్నిశలు పని చేస్తున్న మంత్రికి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# రైతులు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

- ప్రభుత్వం పథకాలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలి
- శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు,జిల్లా కలెక్టర్ నాగరాణి





**ఉండి,మేజర్‌న్యూస్:** వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయ సహకారాలు రైతాంగం సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఉండి ఏఎంసీ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఆదివారం ఐసిఏఆర్ భారతీయ వరి పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ సంస్థసౌజన్యంతో ఎస్సీ సబ్ ప్లాన్‌కు సంబంధించి రూ.28 లక్షల విలువ గల 400 బ్యాటరీ స్ప్రేయర్లను అందజేసే కార్యక్రమానికి రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి,ముఖ్య అతిథులుగా పాల్గొని,ఉండి నియోజకవర్గానికి చెందిన నాలుగు వందల మందిఎస్సీరైతులకు స్ప్రేయర్లను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురాం కృష్ణంరాజు మాట్లాడుతూ రైతులుఅన్ని రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- తరువాయి 2లో..

# మహాశివరాత్రికి బలివేలో భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు

- రెవెన్యూ,పోలీస్,పలు శాఖల అధికారులకు ఎమ్మెల్యే చింతమనేని సూచనలు





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** మండలం నడిపల్లి పంచాయతీ పరిధిలో రూ.70లక్షల రూపాయల నిధులతో బీసీరోడ్ నుంచి తమిళం బ్రిడ్జి వరకు నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించిన అనంతరం బలివే బ్రిడ్జి వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లను అధికారులతో కలిసి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సమీక్షించారు. ప్రమాదవశాత్తు గత ఏడాది జరిగిన ఉత్సవాల్లో తమ్మిలేరులో ఇద్దరు వ్యక్తులు మృత్యువాత పడిన దుర్ఘటన నేపథ్యంలో, ఈసారి శివరాత్రి ఏర్పాట్లకు మరింత పటిష్ట పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలంటూ, అందుకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించేల చర్యలు చేపట్టాలంటే ఏలూరు రేంజ్ పోలీస్ ఐజి అశోక్ కుమార్‌ని ఫోన్ ద్వారా ఎమ్మెల్యే కోరారు. ఈసందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన బలివే పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రి సందర్భంగా లక్షలాది మంది భక్తులు కృష్ణా జిల్లా, తెలంగాణ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సహా అనేక ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని,అటువంటి బలివే పుణ్య క్షేత్రానికి తరలివచ్చే భక్తులకి అదేవిధంగా నిత్యం నూజివీడు నియోజకవర్గం నుంచి దెందులూరు నియోజకవర్గం లోకి విద్యా ఉపాధి ఇతర అవసరాల నిమిత్తం ప్రయాణించే విద్యార్థులు, రైతులు సమీప గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎన్ఆర్ఈజీఎస్ నుంచి 70లక్షల రూపాయల

- తరువాయి 2లో..

# ఉత్సాహంగా సాగిన కోనసీమ రన్ కార్యక్రమం






**– పాల్గొన్న ఎమ్మెల్యే బండారు, మాజీ ఎమ్మెల్యే చిర్ల, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ ఆర్.ఎస్.**

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా ప్రజలంతా పాల్గొని కోనసీమ రన్ ఫర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.రావులపాలెంలోని చిన్నం తేజ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు శ్రీ కే రన్ కార్యక్రమాన్ని ముందుగా రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్క్ వద్ద అధివారం ఉదయం ఐదు గంటలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్త బండి నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యానందరావు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ కోనసీమ ప్రఖ్యాతిని దృష్టిలో పెట్టుకొని ఆధ్యాంతం పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణ ంలో ఉల్లాసంగా ఉత్సాహభరితంగా నిర్వహించిన 3 కిలోమీటర్ల రన్ ఇంతటి విజయవంతానికి కారకుడు అయినటువంటి తేజ రెడ్డి అభినందినీయుడని, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయడానికి మీ యొక్క కృషి పట్టుదల భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే అనే విధంగా మనిషికి ప్రస్తుత రోజుల్లో ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు నడక ఎంత అవసరమో ఇటువంటి కార్యక్రమాలు తెలియజేస్తున్నాయని వారు పేర్కొన్నారు.అనంతరం చిర్ల మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని, ముఖ్యంగా యువత శారీరక దృఢత్వాన్ని పెంపొందిం చుకునేలా క్రీడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు. కోనసీమ రన్ కార్యక్రమం ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఐక్యత భావన మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువత, క్రీడాకారులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

**– రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా మారేడుమిల్లి మండలం సున్నంపాడు పంచాయతీ దేవరపల్లి గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ జరిగినట్టు సమాచారం అందిన వెంటనే రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి హుటాహుటిన పాఠశాలకు చేరుకొని పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. దేవరపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగినట్టు తెలిసిన వెంటనే చైర్మన్ విజయవాడ కార్యాలయం నుండి వెంటనే బయలుదేరి సంఘటన స్థలానికి చేరుకున్నారు. గిరిజన విద్యార్థులకు ఏదైనా సమస్య కలిగితే అది తన కుటుంబానికి జరిగినట్టే భావిస్తానని బాధను వ్యక్తం చేశారు. ప్రతి గిరిజన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను చైర్మన్ ఆదేశించారు. పాఠశాలలో శుభ్రత లోపించడం, ఆహార పదార్థాలు సరిగా ఉడికించకపోవడం, మెనూ పాటించకపోవడం, తాగునీటి సదుపాయం బాగోలేకపోవడం వంటి విషయాలను చైర్మన్ గమనించారు. ట్యాప్ వాటర్ పూర్తిగా పనిచేయకపోవడం, అధికారులు, నిర్వాహకులు నిర్లక్ష్యం కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేవరపల్లి పాఠశాల అధికారులపై చైర్మన్ తీవ్రంగా మండిపడ్డారు. పాఠశాలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, అవసరమైన సామాగ్రి అందించాలని సంబంధిత ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. మారేడుమిల్లి ఆరోగ్య కేంద్రం, రంపచోడవరం ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న విద్యార్థులను చైర్మన్ పరామర్శించారు. చైర్మన్ ఆదేశాల మేరకు అధికారులు వెంటనే స్పందించి, పాఠశాలకు అవసరమైన సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మారేడుమిల్లి చెక్?పోస్ట్?ను చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి తనిఖీ చేసి, సరైన రసీదు నిర్వహణ లేదని గుర్తించారు. రసీదు విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

# బీసీ సింహగర్జన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీన మంగళగిరిలో జరగనున్న చారిత్రక "బీసీ సింహ గర్జన" మహాసభకు సంబంధించిన పోస్టర్ ను పిఠాపురం బీసీవై పార్టీ కన్వీనర్ శీరం శ్రీనివాసు, ఆంధ్రప్రదేశ్ బీసీవై పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు అత్తిలి రాజు చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని బీసీ రైతులు, బీసీ యువకులను పెద్ద ఎత్తున కలుసు కుని, బీసీలపై జరుగుతున్న అన్యాయాలు, మోస పూరిత రాజకీయాలపై అవగాహన కల్పిస్తామ న్నారు. ఈనెల 22న జరిగే బీసీ సింహ గర్జన మహాసభకు పల్లెల నుంచి ప్రజలు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఇది సభ కాదని, బీసీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగే ప్రజా విస్ఫోటనమని, ఇది పిలుపు కాదని రామచంద్రన్న నాయకత్వంలో పోరాటానికి ముహూర్తమన్నారు. ఈ కార్యక్రమంలో బిసివై పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి బలివేలో భక్తులకు అసౌకర్యం లేకుండా చర్యలు

మొదటిపేజి తరువాయి

నిధులతో ప్రధాన రహదారి నుంచి తమ్మిలేరు బ్రిడ్జి వరకు నూతనంగా తారు రోడ్డు నిర్మించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరి ంచుకుని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీస్ రెవెన్యూ సహా ఇతర శాఖల అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. రహదారికి సమీపంలోనే ద్విచక్ర ,ఇతర వాహనాలకు పార్కింగ్ ప్లేస్ లో కేటాయింపుతో పాటు భక్తులకు త్రాగునీరు అందించడం పారిశుద్ధ్య నిర్వహణ,జన సమర్ధ ప్రాంతాల్లో రద్దీ ఏర్పడకుండా చూడటంతో పాటు మెడికల్ క్యాంపులు నిర్వహణ తహ పలు అంశాలు సమర్ధవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బలివే పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ సహా స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు సైతం సేవలు అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏలూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అచ్యుత అంబరీష్, పెదవేగి సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్నం రాజశేఖర్, దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామసీత, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధా, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్,పెదవేగి సొసైటీ చైర్మన్ తాత సత్యనారాయణ, మండల పార్టీల అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్,నంబూరు నాగరాజు,మరడాని రవి సహా పలువురు ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సహా పలువురు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# 'స్థానిక' ఎన్నికల సందడి!

మొదటిపేజి తరువాయి

నగర పంచాయతీలలో వార్డుల వారీగా ఫోటో ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారులి జనవరి 1,2026 నాటికి అర్హత కలిగిన ఓటర్ల వివరాల ఆధారంగా ఈ జాబితాను సిద్ధం చేస్తారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణతో పాటు, కౌన్సిలర్లు, ఛైర్మన్ పదవుల రిజర్వేషన్లను ఖరారు చేసే ప్రక్రియను సులభతరం చేయడంకోసం ఈ జాబితా ఎంతో కీలకం కానుంది.రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని వార్డుల వారీగా జాబితాను సిద్ధం చేసి ప్రచురించాలని ఆదేశించారు. ఈ ప్రక్రియకు సంబంధించిన తదుపరి విధివిధానాలను కమిషన్ త్వరలోనే వెల్లడించనుందని ప్రకటించింది.

# రైతులు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి

మొదటిపేజి తరువాయి

రైతులకు అందిస్తున్న రైతులకు అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ,వెనుకబడినవర్గాలకు అన్ని రంగాల్లోనూ అవకాశాలు కల్పిస్తుందని ప్రభుత్వ పథకాలు సబ్సిడీ పంటల భీమా వంటి వాటిపై మరింత అవగాహన కలిగి లాభసాటిగా అభివృద్ధి సాధించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సాంప్రదాయ సాగుతో పాటు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, డ్రోన్ టెక్నాలజీ, పంటల నమోదు, మార్కెటింగ్ విలువ జోడింపు, సేంద్రియ వ్యవసాయం వంటి రంగాల్లో పరిజ్ఞానం పెంచుకొని ఆదాయం గణనీయంగా పెంచుకోవా లన్నారు. ఎక్కడా లేని విధంగా ఎస్సీసబ్ ప్లాన్ ద్వారా ఎస్సీ రైతులకు ఇంత పెద్ద ఎత్తున వ్యవసాయ పరికరాలు ఉచితంగా పంపిణీ చేయడానికి కృషిచేసిన రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘు రామకృష్ణ రాజుకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.భారతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రానికి చెందినపలువురు శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు పలువురు మాట్లాడారు.ఈకార్యక్రమంలో డాక్టర్ ఎంబీబీ ప్రసాద్ బాబు, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ ఏ ఎస్సిసిపి ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ గజేంద్ర, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ వై శ్రీధర్, ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ అనంత, ప్రిన్సిపాల్ సైంటిస్ట్, ఐసిఏఆర్, హైదరాబాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తిగ నాగరాజు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ప్రతాప్ జీవన్,ఉండి ఆకివీడు మార్కెట్ యార్డ్ చైర్మన్లు కలిదిండి రామకృష్ణ రాజు,బొల్లా వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ అధికారులు నిమ్మల శ్రీనివాసరావు, రమేష్ నాయుడు,బి.సంధ్య,కరి మేరక నాగరాజు, డిసి చైర్మన్ తోట ఫణి బాబు,గొల్ల జాన్ విక్టర్ బాబు, ఉండు అబ్రహం, వనుమ శ్రీనివాస్, ఏఎంసి వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, గాది రాజు వెంకటేశ్వరరాజు, ఎర్ర విక్రం, తదితర ప్రజా ప్రతినిధులు, రైతులు, పోలీస్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులు ఐక్యతతో సమస్యలు పరిష్కారించుకోవాలి

**– రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు సత్కారం**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజనులు అందరూ ఐక్యతగా ఉండి సమస్యలు పరిష్కారించుకోవాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి సూచించారు.

పోలవరం జిల్లా రంపచోడవరం మండల కేంద్రంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి కు గిరిజన సంఘాలు అభినందన సభ ఆదివారం నిర్వహించారు. గిరిజన సంఘాల ఆహ్వానంపై చైర్మన్ సభకు హాజరయ్యారు. ఈ అభినందన సభలో చైర్మన్ బొజ్జిరెడ్డి మాట్లాడుతూ గిరిజనులు అందరూ ఐక్యతగా ఉండాలని సూచించారు. జాతి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ తోడుగా, కట్టుబడి ఉంటానని తెలిపారు. సంఘాల పేర్లతో, పార్టీల పేర్లతో విడిపోకుండా ఐక్యంగా ఉండాలని సభాముఖంగా కోరారు. గిరిజనులకు ఎలాంటి సమస్య వచ్చినా తానే ముందుండి పరిష్కరిస్తానన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా గిరిజన జాతికి ఒక పెద్ద అధికార ప్రతినిధి పదవి రావడం ఆనందంగా ఉందని గిరిజన నాయకులు, ఆదివాసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పదవి అంటే అధికారం కాదు, అది ఒక బాధ్యత అని, ఈ పదవితో నా బాధ్యత మరింత పెరిగిందని సభాముఖంగా వెల్లడించారు.

# జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌కు ప్రథమ స్థానం




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జిల్లాలోని 34 లాండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ లు,ఒక మహిళ పోలీస్ స్టేషన్,రెండు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లు పనితీరు బట్టి పోలీస్ శాఖ మార్కులను కేటాయించింది. వీటిలో జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ 776 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండగా కలిదిండి పోలీస్ స్టేషన్ 729 మార్కులతో ద్వితీయ స్థానం,ఏలూరు త్రీ టౌన్ 726 మార్కులతో తృతీయ స్థానం,చింతలపూడి 712 మార్కులతో నాలుగవ స్థానంలో నిలిచాయి. జిల్లా పోలీస్ శాఖ కేసుల పరిష్కారంలో చార్జిషీట్లు వేయడం, కోర్టు నుంచి సీసీ నెంబర్లను పొందటం, మూడేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించడం,సీసీ టీఎన్ఎస్ వినియోగించడం,సిసి టిఎన్ఎస్‌లో లాగిన్ అవ్వడం,ప్రజా సమస్యల పరిష్కార వేదిక,ఈ చలానాలు,డ్రంక్ అండ్ డ్రైవ్,వారెంట్లు అమలు, కేసులను బెదిరించటం,చోరీ సొత్తు రికవరీ,అసాంఘిక కార్యకలాపాలు నిరోధించటం, లోక్ అదలత్‌లో కేసుల పరిష్కారం తదితర అంశాల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ స్టేషన్‌లకు మార్కులను కేటాయించారు. కలెక్టరేట్ లో ఈనెల 6వ తేదీ జరిగిన జిల్లా పోలీస్ శాఖ వార్షిక నేర సమీక్షలో ఈ మార్కులను ప్రకటించారు. కాగా లాండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ లో వేలేరుపాడు ఆఖరి స్థానం 34లో నిలిచింది. ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ 35,ఏలూరు సిసిఎస్ 36,ట్రాఫిక్ 37,జంగారెడ్డిగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ 38 స్థానంలో నిలిచాయి. మార్కులను బట్టి ఆ స్టేషన్ ల సిబ్బందికి ప్రశంస పత్రాలను జిల్లా ఎస్పి కె.ప్రతాప్ శివ కిషోర్ అందించారు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐ ఎన్.వీర వరప్రసాద్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐ గా కుటుంబరావు,సిఐ ఎం.వి సుభాష్ ఉన్నారు. జంగారెడ్డిగూడెంలో పిఎస్ ప్రథమ స్థానం, చింతలపూడి పిఎస్ నాలుగవ స్థానంలో ఉన్నాయి. ట్రాఫిక్ పిఎస్ 38వ స్థానంలో ఉండటం గమనార్హం.

## శ్రీరాముడి చెంతకు రామ భక్తులు పాదయాత్ర



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** రామభక్తులు భద్రా చలంలోని శ్రీరాముడి చెంతకు పాదయాత్రగా కదలి వెళ్లారు. కాకినాడ జిల్లా అచ్చంపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తెలంగాణ రాష్ట్రం భద్రాచలం శ్రీ సీతారామ చంద్రుని ఆలయానికి భక్తులు పాదయాత్ర చేస్తున్నట్లు ధర్మ ప్రచారక్ వేదుల జనార్ధన రావు తెలిపారు. రామ భక్తుల పాదయాత్ర ఆదివారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంనీకు చేరుకోగానే వారికి గ్రామానికి చెందిన పెద్దలు కొల్లూరి రాంబాబు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. సాయంత్రం 4గంటలకు జీలుగుమిల్లిలో కక్కిరాల అప్పారావు దంపతులు అల్పాహారాన్ని భక్తులకు అందించారు. లోక కళ్యాణార్థం, హిందువులలో ధార్మిక చైతన్యం కోసం శ్రీ వాసుదేవ గురు స్వామీజీ ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. సుమారు 200 మంది పైగా రామ భక్తులచే శ్రీరామ జపంతో, కాషాయ ధ్వజాలతో కాలినడకన భద్రాచలం పాదయాత్రకు వెళుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి రాంబాబు, కక్కిరాల అప్పారావు, కొప్పుల చౌదరి రెడ్డి ,పసుపులేటి కృష్ణమోహన్, పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి, బొంతు రామకృష్ణ ,కొనకల్ల కృష్ణారావు, ఊక సూర్యచంద్రరావు, పులగం సుబ్బారెడ్డి కొత్తూరు మోహన్ రావు కక్కిరాల మురళి భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల కోసం రీసర్వే



**పోడూరు, మేజర్ న్యూస్ :** పోడూరు మండలం కొమ్ముచిక్కాల, కవిటం, వేడంగి ,మినుమించిలిపాడు గ్రామాల్లో రీ- సర్వే జరిగిన పిదప రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకం ప్రింట్ చేయుటకు. ముందుగా వ్యవసాయ భూములు కలిగిన రైతులకు వారి ఖాతా వారీగా డేటా లో దొర్లిన తప్పులను సరి చేయుటకుగాను తహసీల్దార్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ సభలు నిర్వహించారు.

గ్రామసభలలో కొమ్ము చిక్కాల - 988,కవిటం - 1094,వేడంగి - 1222, మినమించి లిపాడు - 264 ఖాతాలను ఆయా గ్రామాలలో విఆర్ఓ లను సిబ్బందిని నియమించి పరిశీలించారు.నేడు అనగా సోమవారం సాయంత్రం వరకు మాత్రమే గ్రామ సభలు నిర్వహం చబడును ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకుని మీ ఖాతాలను పరిశీలించుకోవలని తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ రైతులకు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతులు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి




– బికెఎంయు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు

**చాట్రాయి,మేజర్ న్యూస్** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కేయంయు) రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ జిరాంజీ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ చాట్రాయి మండలం చిన్నంపేటలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలతో కలిసి ఆయన విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2005 లో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి గాంధీజీని హత్య చేసిన గాడ్సే పేరు వచ్చేలాగా వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని తీసుకొచ్చిందని ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు సంయుక్తంగా ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను గ్రామంలో ఇంటింటికి తిరిగి పేద ప్రజలకు ఇచ్చి విస్తృత ప్రచారాన్ని వ్యవసాయ కార్మికులు చేపట్టారు. ఫిబ్రవరి 9వ తేదీన మండల ఏ పీ ఓ కు వినతి పత్రాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి కొమ్ము ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావుతో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,సిపిఐ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహ ,వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేవులపల్లి లో గ్రామోత్సవం



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** మండలం లోని దేవులపల్లిలోని శ్రీ దాసాంజనేయ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం 17వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం రెండవ రోజు స్వామివారికి వివిధ రకాల పూలతో అర్చన,బాల భోగ నివేదన జరిగింది. 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం గ్రామోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త కర్పూరం నాగరాజు,దేవులపల్లి భక్త బృందం నిర్వహించారు.

## కండక్టర్లకు పవర్ బ్యాంకులు అందజేత



**నరసాపురం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీ శక్తి పథకం దిగ్విజయంగా అమలు పరచడంతో బస్సులలో ప్రయాణించే ప్రయాణికులకు అధికంగా టిక్కెట్లు ఇవ్వడంతో చార్జింగ్ అయిపోయి సర్వీస్ కి అంతరాయం కలుగకుండా బస్సు ప్రయాణ సమయంలో ట్రాకింగ్ ద్వారా ఏ ప్రదేశంలో ఉందో తెలుసుకొని విధముగా కండక్టర్లకు పవర్ బ్యాంకులను ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎస్ గిరిధర్ కుమార్ శనివారం అన్ని డిపోలకు అందేలా ఏర్పాటు చేశారు.విశ్రాంతి సమయంలో పూర్తిగా చార్జింగ్ చేసుకునేలా వెసులుబాటు ఉంటుందన్నారు.నరసాపురం డిపో డ్రైవర్, కి కండక్టర్లకు పవర్ బ్యాంకులను ఇవ్వాలని డిపిటి ఓలను గిరిధర్ కుమార్ ఆదేశించారు. ఆదివారం డిపో మేనేజర్ ఎస్ సుబ్బన్న రెడ్డి నరసాపురం డిపోలో కండక్టర్ కి డ్రైవర్ లకు పవర్ బ్యాంకుల అందించడం అందజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం




**ఉండి, మేజర్ న్యూస్:** వైద్యం చాలా విలువైనదని ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరేడు గ్రామ సర్పంచ్ కట్రెడ్డి బ్రహ్మానందం అన్నారు. ఉండి మండలం ఆరేడు గ్రామంలో ఉండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.వైద్య శిబిరాన్ని కలిగొట్ల సర్పంచ్ సత్యనారాయణ (ఎమ్మెస్) ప్రారంభించారు. క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ గాదిరాజు రంగరాజు మాట్లాడుతూ మానవ అవయవాల్లో కళ్ళు చాలా ప్రధానమైనదని దాని పట్ల ప్రతి ఒక్కరూ తగిన శ్రద్ధ వహించాలన్నారు. ఎంపీటీసీ సామాజిక కార్యకర్త రుద్రరాజు సూర్యనారాయణ రాజు (యువరాజు) మాట్లాడుతూ నలభై యాభై వయస్సు వచ్చేసరికి ప్రతి ఒక్కరూ ఒక్కసారి కళ్ళు మీద శ్రద్ధ పెట్టాలని కంటి చూపు మనిషికి చాలా అవసరమని వారు అన్నారు క్లబ్ సెక్రటరీ పెన్మెత్స రంగప్రసాదరాజు మాట్లాడారు.

దాత లయన్ సాగిరాజు అప్పలరాజు ఆర్థిక సౌజన్యం తో ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజేశ్వరి రామకృష్ణన్ లయన్స్ హాస్పిటల్ వారు వైద్య సేవలు అందించారు. ఆరేడు, ఏలూరుపాడు, కోలమూరు, కలిగొట్ల, పాందువ్వ గ్రామాలకు చెందిన 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 20 మందికి కంటి ఆపరేషన్లు అవసరం అవుతాయి అన్నారు వాళ్లందరికీ ఉచితంగా ఆపరేషన్లు చేయనున్నట్లు తెలిపారు. 25 మందికి ఉచితంగా కళ్ల జోళ్ళు అందించటం జరిగింది అన్నారు. లయన్ గొట్టుముక్కల రాము, లయన్ పాలతీర్థపు నరసింగ్ రావు లయన్ కూనపరాజు రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించడం పట్ల స్థానిక గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ లయన్స్ క్లబ్ సభ్యులు చేస్తున్న సేవలను వారు కొనియాడారు.

# ఘనంగా భూశాంతి మహా యజ్ఞం



**- హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి : ఎమ్మెల్యే బొలిశెట్టి**

**పెంటపాడు,మేజర్ న్యూస్ :** ప్రతి హిందువు హిందూధర్మ పరిరక్షణ కోసం ఆత్మ పరిశీలన చేసుకోవాలని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.ఒక పథకం ప్రకారం జరుగుతున్న హిందూ ధర్మ వ్యతిరేక ప్రచారాన్ని ప్రతి హిందువు అడ్డుకోవాలని సూచించారు.పెంటపాడు మండలం, అలంపురం గ్రామంలో శ్రీ వెంకటరమణ చారిటబుల్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కొలనువాడ పెద్ద కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన భూశాంతి మహా యజ్ఞం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో హిందూధర్మ వ్యతిరేక ప్రచారం తీవ్రంగా జరుగుతుందని,హిందూ ధర్మాన్ని నాశనం చేయాలనే కుట్రలను అడ్డుకోవాలని అన్నారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని,హిందూ ధర్మానికి వ్యతిరేకంగా జరిగే కుట్రలను మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తానని అన్నారు.ఒక బస్సు డ్రైవర్ కొడుకుగా సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే ఎమ్మెల్యేనయ్యానని తెలిపారు.ఇది హిందూ ధర్మాన్ని అనుసరించటం వల్లే సాధ్యం మైందని ఎమ్మెల్యే సాక్ష్యం చెప్పారు. అలంపురంలో కొలనువాడ పెద్ద కృష్ణంరాజు చేస్తున్న ఈ సేవా యజ్ఞంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.సుమారు 50కోట్ల రూపాయల వ్యయంతో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి నిర్మించడం గొప్ప విషయమని అన్నారు.ఈ ప్రాంగణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, వృద్ధులు, అనాథల సేవ,అన్నదానం తదితర నిర్మాణాలు చేపట్టిన శ్రీ వెంకటరమణ సేవా ట్రస్ట్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

హిందూ పండుగలను ఘనంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పీఠాధిపతులు,స్వామీజీలు,వేద పండితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ శాసనసభ్యులు ముల్లపూడి వెంకట కృష్ణారావు, గరిమెళ్ళ వెంకటరమణ సిద్ధాంతి, వంక రవీంద్ర,గన్ని వీరాంజనేయులు, వలవల బాబ్జి,గొర్రెల శ్రీధర్,పుల్లా బాబి,వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, చాపల రమేష్,రామ లక్ష్మణ్,అలంపురం సొసైటీ అధ్యక్షులు ప్రసాద్, పేటిన గిరిధర్,పసల కొండబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి నుంచి వెళ్లి పోయిన మహిళను బంధువులకు అప్పగించిన పోలీసులు

**కొయ్యలగూడెం/ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్ :** కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపానికి గురైన ఒక మహిళ ఇంటి నుంచి వెళ్లి పోయినట్లు గా సమాచారాన్ని అందుకున్న కొయ్యలగూడెం ఎస్ఐ చంద్రశేఖర్ ,సిబ్బంది ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఆమె ఆచూకీ కనుగొని ఆమె రక్త బంధువులకు అప్పగించారు. ఈ సందర్భంగా బంధువులు ఎస్ఐ చంద్రశేఖర్‌కు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ద్వారకా తిరుమల మండలం,లక్ష్మీపురం గ్రామానికి చెందిన తలారి నాగ లక్ష్మి కుటుంబ సమస్యల కారణంగా శనివారం సాయంత్రం 7 గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయి,తన మొబైల్ ఫోన్‌ను స్విచ్ ఆఫ్ చేసి కనిపించకుండా పోయింది.ఈ విషయం గమనించిన ఆమె బంధువులు వెంటనే కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐకి ఫిర్యాదు చేయగా పోలవరం డిఎస్పి ఎం.వెంకటేశ్వరరావు, ఇన్స్పెక్టర్ బాల సురేష్ బాబు ఆదేశాలపై పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో నిన్న రాత్రి 10:30 గంటల



ఏలూరు సమయంలోని కలపర్రు టోల్ గేట్ వద్ద విజయవాడ వెళ్లే బస్సు వైపు ఆమెను గుర్తించి, సురక్షితంగా అదుపులోకి తీసుకుని,అనంతరం ఆమెను బంధువులకు అప్పగించారు. పోలీసుల చురుకైన చర్యల వల్ల ఒక కుటుంబానికి ఊరట లభించిందని బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ 2.0లో కార్యకర్తలే కీలకం

**- వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాధరావు**



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జగన్ 2.0 కార్యకర్తలకే పెద్ద పేట వేయడం జరుగుతుందని, కార్యకర్తలే కీలకం కానున్నారని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి, మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ మండల వైఎస్సార్సీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జెట్టి గురునాధరావు మాట్లాడుతూ వై ఎస్ఆర్సిపి ప్రజల పక్షాన గత రెండేళ్లుగా పోరాడుతూ అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు, ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణనను వ్యతిరేకిస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.రాష్ట్ర అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజల కోసం పిలుపునిచ్చిన ప్రతీ కార్యక్రమం విజయవంతం చేయటానికి కార్యకర్తలు పూర్తిగా సహకరించారన్నారు. గత రెండేళ్లుగా జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలే ముఖ్యమంత్రి జగన్ 2.0 కార్యకర్త కీలక అవుతున్నారు.ఈ నేపథ్యంలో పార్టీని సంస్థా గతంగా బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని అధినేత పిలుపునిచ్చారన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రతి నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడం నిర్వాహనకు చర్యలు చేపడతామన్నారు.తిరుమల లడ్డూలో కల్తీ ప్రచారాన్ని తీవ్రంగా జెట్టి ఖండించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి,పట్టణ,మండల కమిటీల అధ్యక్షుడు కర్పూరం గురవయ్య గుప్తా, ఓరుగంటి నాగేంద్ర,నాయకులు ముప్పిడి శ్రీనివాస రావు, గురజాల పార్థసారథీ,కుక్కల ధర్మరాజు,మర్నిడు బాబి,ముప్పిడి అంజి,భావన ఋషి, కాసర తులసి రెడ్డి,జెట్టి సత్య ఆదిత్య,తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రుడిని దర్శించుకుని మాజీ మంత్రి మాగంటి



**కామవరపుకోట, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. మొత్తం 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా ఈ ఉత్సవాలు జరిగాయి. ఆదివారం మాజీ మంత్రి, ఏలూరు మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, నిర్వాహకులు మాగంటికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాగంటి బాబును ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. టిడిపి నాయకులు కోనేరు వెంకట సుబ్బారావు, మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్ బాబు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ వంకదార ఉదయ్‌కుమార్, ఆలయ పెదకోమటి కొండూరు సురేష్, కొండూరు సురేష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు మురళీ, నూతి రాటాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** విశాఖ పట్టణానికి చెందిన పీజే స్టీఫెన్ మినిస్ట్రీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ బ్రాంచ్ వారు పాల్గొని స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.స్టీఫెన్ పాల్ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు అందించడం ద్వారా పుట్టినరోజుకు సేవా భావంతో జరుపుకోవాలని అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బేబీ కమల,డ్రగ్ ఇన్స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మినిస్ట్రీట్ వారు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి



**పోడూరు, మేజర్ న్యూస్ :** ఈనెల జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలో ఆదివారం ప్రచార యాత్ర చేపట్టారు.ఈ యాత్ర ఆచంట నుంచి పోడూరు కొత్తపేట మీదుగా బయలుదేరి పూజారివారిగర్వు, జగన్నాథపురం,కవిటం,పి పోలవరం, వేడంగి పాలెం,జిన్నూరు పాలెం,మట్టపర్రు,పెనుమదం, రావిపాడు,వద్దిపర్రు మీదుగా ఆచంట చేరుకుంది.ఈసందర్భంగా ప్రజాసంఘాల నాయకులు ఎం. రామాంజనేయులు, ఎస్.వెంకటేశ్వరరావు ,పి.మోహన రావు, పి.ప్రసాద్ ప్రచార యాత్రలో మాట్లాడుతూ విబి జి రామ్‌జి పేరుతో తెచ్చిన ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేసి, మహాత్మాగాంధీ ఉపాధిహామీ చట్టాన్ని అమలు చేయాలని, లేబర్ కోడ్లు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు, కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈనెల 12 జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ యాత్రలో నాయకులు యు.శ్రీనివాసరావు,బి.శ్రీనివాసు, ఎం.మోజేష్, జి.రంగారావు, బి.ధర్మారావు,బి.వెంకట్రావు, పద్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# పాత ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ పథకం పాత విధానమే అమలు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేత గోపాలాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఉపాధి హామీ పథకం మార్పు, లేబర్ కోడ్స్ రద్దుకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీని ఆదివారం ఇరగవరం మండలం పొదలాడ గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ బిజెపి పార్టీ కేంద్రంలో అధికారంలోనికి వచ్చిన నాటి నుండి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను మారుస్తున్నారని దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం రద్దయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరే రామ్ మాట్లాడుతూ రైతులకు రాష్ట్రప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదని సరైనా సమయాల్లో ఎరువులు పురుగుల మందులు అందజేయడం లేదని ఆరోపించారు. ఈ నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఈ సమ్మెను జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా వ్యతిరేకతను తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. పొదలాడ కంతేరు, కత్తవపాడు, కొత్తపాడు, ఇరగవరం ఎర్ర చెరువు, గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించి గ్రూప్ మీటింగ్లు ద్వారా ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా బల్ల చిన్న వీరభద్రం కలుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామన మునిస్వామి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు జుత్తిగ రామాంజనేయులు ,రజక సంఘం జిల్లా నాయకులు ఇల్లందలపర్తి సత్యనారాయణ,బొంతు నాగబాబు, అపరి పెద్దిరాజు, దంపనబోయిన కనికేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వార సంత - వాహనదారులకు చింత

### - పట్టించుకోని అధికార సిబ్బంది



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** రోడ్డుకు ఇరువైపులా వారపు సంత దుకాణాలు ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతుంది. సంత మార్కెట్ లోపల పాకలు ఖాళీగా ఉన్న రోడ్డుపైన దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు వాహన దారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బుట్టాయిగూడెం లోని ప్రతి శనివారం నిర్వహించే వారపు సంతలో దుకాణాలను రోడ్డుకి ఇరువైపులా పెట్టడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్డు పక్కన వాహనాలు నిలపడంతో రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పొగాకు బ్యారన్ పనులు నిమిత్తం వివిధ జిల్లాల నుండి మండలంలోని నలుమూలలకుప్రజలు వచ్చారు.ప్రతి శనివారం బుట్టాయిగూడెం సంతకి రావడంతో ప్రజలతో సంత కిక్కిరిసిపోతుంది. మధ్యాహ్నం మూడు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సతీత రద్దీగా ఉంటుంది. సంతలో లక్షలాది రూపాయలతో నిర్మించిన దుకాణాల షెడ్లు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. షెడ్లను పట్టించుకునే వారు కరువవ్వటంతో వచ్చి వెళ్లే వారిని వెక్కిరిస్తున్నాయి. పంచాయతీ సిబ్బంది షెడ్లనువినియోగంలోకి తీసుకు రాకపోవడంతో రోడ్ల పక్కన దుకాణాలు పెట్టుకొనే పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ సిబ్బంది పన్ను వసూలు చేస్తున్నరే తప్ప దుకాణదారులకు సరైన సదుపాయం కల్పించడం లేదని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. కరోనాకు ముందు సంత మార్కెట్ లోనే దుకాణాలను ఏర్పాటు చేసేవారు. కరోనా తరువాత 2022 నుండి ప్రధాన రహదారి పక్కనే దుకాణాలను ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. ఇప్పుడు అదే ఆనవాయితీగా మారడంతో ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది. సంబంధిత సిబ్బంది స్పందించి వారపు సంతను సంత మార్కెట్ లోపల పెట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రజలు సుభిక్షంగా ఉండాలి - చంద్రబాబుకి మంచి ఆరోగ్యం ఇవ్వాలి

### - తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి కృష్ణమోహన్



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి చంద్ర బాబుకి మంచి ఆరోగ్యం ప్రసాదించాలని రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు నల్లూరి కృష్ణమోహన్ తెలిపారు. మాఘ మాసం పురస్కరించుకొని స్థానిక కొత్తపేటలోని నందగోకుల రాధాకృష్ణ దేవాలయంలో ఆదివారం సూర్య ఆరాధన సూర్య నమస్కారాలుతో సామూహిక పాల పొంగలి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నల్లూరి కృష్ణమోహన్ తబిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కూచిపూడి నాగమణి రామకృష్ణలు ఆధ్వర్యంలో అర్చకులు రామకృష్ణలు పూజలు నిర్వహించారు. అనంతరం నల్లూరి కృష్ణమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2016 సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఉద్దేశంతో సామూహిక పాలపొంగలి కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారని గుర్తు చేశారు.

## సిఐఎస్ఎఫ్ బృందానికి స్వాగతం పలికిన విప్ నాయకర్



**నరసాపురం, మేజర్ న్యూస్ :** దేశ భద్రత, తీర ప్రాంతాల రక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో సీఐఎస్ఎఫ్ చేపట్టిన వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్-2026 ఆదివారం నరసాపురం చేరుకుంది. ఈ బృందానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. గోదావరి పంటి పై మాధవాయి పాలెం రేవు మీదగా నరసాపురంలోని ఓఎన్జిసి సిఐఎస్ఎఫ్ యూనిట్ వద్దకు చేరుకుంది. ఈ యాత్ర జనవరి 26న పశ్చిమ బెంగాల్‌లోని బఖాలీ వద్ద ప్రారంభమైంది. మొత్తం 6,553 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్ర ఫిబ్రవరి 22న కేరళలోని కొచ్చిలో ముగియనుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, మైల వసంతరావు, నిప్పులేటి తారకరామారావు, బందేల రవీంద్ర, వాతాడి కనకరాజు, పోలిశెట్టి నలిని, అంబటి అరుణ, బల్ల హనుమంతు, పులపర్తి రాంబాబు, బెల్లంకొండ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి పిలుపుమేరకు కార్యాచరణ



**కైకలూరు,మేజర్ న్యూస్,** ఎఐసిసి పిలుపుమేరకు పిసిసి అధ్యక్షులు వైఎస్ఆర్ షర్మిల రెడ్డి మార్చి నెలలో ఏలూరు జిల్లాకు వస్తున్న సందర్భంగా పిసిసి కార్యవర్గ అధ్యక్షులు జెడి శీలం ఈనెల 14 తేదీన ఏలూరు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంవంంనకం విచ్చేయుచున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గాంధీ పేరును తొలగించిన ఒదుకు నిరసనగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి సంబంధించిన సలహాలు,సూచనలు తీసుకుని కార్యాచరణ రూపొందించ నున్నారని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ పిలుపు మేరకు నియోజకవర్గం లోని కోఆర్డినేటర్స్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గము మండల కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు అభిప్రాయాలతో తగుచూచనలు సలహాలు తీసుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నోబుల్ కోరారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి : టిడిపి కన్వీనర్ వీరమల్లు





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. మండలంలోని వడాలి జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.

ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరింపజేశాయి. ప్రతిభావంతులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి ప్రభుదాస్ , పిఎంసిఎస్ అధ్యక్షులు అనగాని గంగాధరరావు , బుద్ధ కాళీ వరప్రసాద్ ,నక్క అప్పారావు,గొర్రెల అర్జునరావు,జోగి వెంకట సుబ్రహ్మణ్యం , విద్యార్థుల తల్లిదండ్రులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలపై అవగాహన : ఎస్ఐ శుభ శేఖర్



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనదారులకు రహదారి భద్రత, హెల్మెట్ వినియోగం వలన కలిగే ప్రయోజనాలు గురించి స్థానిక ఎస్ఐ శుభ శేఖర్ ఆదివారం అవగాహన నిర్వహించినారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి శివారు వడ్లమాను గ్రామ పరిధిలో ఎస్ఐ విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రూ. 1లక్ష పెట్టి మోటార్ సైకిల్ కొంటారు కానీ, రూ. 1000లు పెట్టి హెల్మెట్ కొనుగోలు చేస్తే అది ప్రాణానికి రక్షణ కవచం ల పని చేస్తూందని,ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం అనేది కేవలం చట్టం కోసం కాదు, అది వారి ప్రాణ రక్షణ కోసమని ఎస్ఐ నొక్కి చెప్పారు. హెల్మెట్ ధరించడం వల్ల తల గాయాల నుండి రక్షణ,రహదారి ప్రమాదాల్లో సంభవించే మరణాలలో 80శాతం పైగా తలకు తగిలే తీవ్రమైన గాయాల వల్లే జరుగుతాయని అన్నారు. నాణ్యమైన హెల్మెట్ ఈ ప్రభావాన్ని తగ్గిస్తుందని,మెదడుకు రక్షణ ప్రమాదం జరిగినప్పుడు మెదడుకు షాక్ తగల కుండా హెల్మెట్ ఒక కుషన్ లా పనిచేస్తుందని పేర్కొన్నారు.

ప్రయాణం లో గాలి, ధూళి, పురుగులు కళ్లలో పడకుండా కాపాడటం ద్వారా వాహనంపై నియంత్రణ కోల్పోకుండా చూస్తుందని,ప్రమాదం వల్ల కలిగే భారీ వైద్య ఖర్చులు మరియు కుటుంబ యజమానిని కోల్పోవడం వల్ల వచ్చే ఆర్థిక ఇబ్బందుల నుండి కుటుంబాన్ని కాపాడుతుందని తెలిపారు.

# గురుకుల విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : పిడిఎస్‌యు



**ఏలూరు,,మేజర్ న్యూస్ :** పెదవేగి గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్నటువంటి విషయం పైన ఆదివారం పి.డి.ఎస్. యు ఆధ్వర్యంలో పెదవేగిలో గల గురుకుల పాఠశాలకు వెళ్లి విచారణ చేయడం జరిగింది అని కాకి నాని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ నిన్న ఆత్మహత్య చేసుకున్నటువంటి ఈపిచర్ల అజీత్ విద్యార్థి టెన్త్ క్లాస్ విద్యార్థులకు జరిగేటువంటి స్పెషల్ క్లాసు ఏదైతే ఉందో నిన్న ఉదయం 5,30-7 క్లాసులకి హాజరయ్యాడని.

తర్వాత జరిగేటువంటి రెగ్యులర్ క్లాసు 8 గంటలకు వెళ్లి 9:20 క్లాస్ కి రాలేదని ఆలస్యంగా గుర్తించినటువంటి హౌస్ మాస్టర్ పిలిపించి మాట్లాడారని ఇదే విషయాన్ని హౌస్ మాస్టర్ తల్లిదండ్రులకి చెప్పే ప్రయత్నంలో భాగంగా తండ్రికి ఫోన్ చేసినప్పుడు ఫోన్ లిఫ్ట్ చేయక పోవడంతో ఆ సందర్భంలో అదనంగా వేరే నెంబర్ ఉంటే ఆ నెంబర్ కి హౌస్ మాస్టర్ ఫోన్ నుంచి వాళ్ల సిస్టర్ ఇల్లా అని చెప్పబడే మహిళకి ఫోన్ చేసి మాట్లాడారని, విద్యార్థితో ఆ మహిళతో మాట్లాడించారని దాదాపు రెండు నిమిషాలకు పైబడి జరిగినటువంటి ఫోను సంభాషణ సందర్భంగా ఏం జరిగిందో అనే విషయం పైన విచారణ చేయాలని నాని కోరారు. అనంతరం విద్యార్థి క్లాస్ కి కాకుండా డార్మెటరీకి వెళ్లిపోయాడు, వెళ్లిపోయిన సందర్భంకి హ్యాంగింగ్ చేసుకున్నట్టు విద్యార్థులు గుర్తించిన సమయానికి 45ని నిమిషాలు వ్యవధి మాత్రమే ఉందని వాటి పైన పూర్తి స్థాయి విచారణ జరిపి భవిష్యత్తులో ఇట్లాంటి జరక్కుండా తగు చర్యలు తీసుకోవాలని కాకినాని అధికారులని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు వై యశ్వంత్ పాల్గొన్నారు.

# టిడిపి నేతల కుటుంబానికి మాజీ ఎంపీ మాగంటి బాబు పరామర్శ



**లింగపాలెం,మేజర్ న్యూస్ :** మండలం అన్నవనేనివారిగూడెం గ్రామానికి చెందిన ఓబిల్లనేని సీతామహాలక్ష్మి (86) ఇటీవల మరణించిన సంగతి విధితమే ఈమె కుమారులు ఓబిల్లనేని సూరిబాబు అనపనేనివారిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుల గా ప్రస్తుతం పనిచేస్తుండగా, ఇంకో కుమారుడు వెంకన్నబాబు రాష్ట్ర స్థాయిలో తెలుగురైతు కార్యదర్శిగా చింతలపూడి నియోజకవర్గంలో కీలకనేతగా పనిచేస్తున్నారు. ఐతే వారి తల్లి ఇటీవల మరణించించడంతో వీరు ఇంటికే పరిమితం ఇన సందర్భంగా ఆదివారం మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వర్రావు (బాబు)వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి సానుభూతి తెలియచేసారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిన నివాళులు అర్పించారు. బాబుతో పాటు కర్లపూడి రాజారావు, చాలాసాని చైతన్య, కామవరపుకోట వైస్ సర్పంచ్ నెక్కలపు వెంకట సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# హర్షిత స్కూల్ నందిగం రాణికి మరో ఎదురు దెబ్బ..!

**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని తడికలపూడిలో గత దశాబ్దకాలం పాటు నిర్వహించిన హర్షిత స్కూల్ యాజమాన్యంపై అనేక ఆరోపణలు రావడం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈ స్కూల్ ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన నందిగం రాణి కేసుల్లో తవ్విన కొద్ది అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే తమ స్కూల్లో చదివిని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డిపాజిట్లు సేకరించిన కేసును హర్షిత స్కూల్ - జూనియర్ కాలేజీ యజమాని నందిగం రాణి ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో నందిగం రాణితో సహా ఈ కేసులో నిందితులుగా ఉన్న ఏ-2 నందిగం ధర్మరాజు సహా పలువురు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. కానీ, కోర్టు వారి అభ్యర్థనను తిరస్కరించింది. ఇదిలా ఉంటే మరో కేసులోనూ ఈ స్కూల్ అప్పటి యాజమాన్యానికి ఎదురు దెబ్బ తగిలింది. సాధారణంగా స్కూల్‌లో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రతి నెలా వేతనాలు ఇస్తారు.

కానీ ఆ స్కూల్, జూనియర్ కాలేజ్‌లో పనిచేసిన కొందరు ఉపాధ్యాయులు తమకు జీతాలు అందలేదని లోకాయుక్తను ఆశ్రయించారు. హర్షితలో అప్పటి ఉపాధ్యాయుడు ముప్పిడి సుబ్బారాయుడు తెలిపిన వివరాల ప్రకారం తాను 2023-2024 విద్యా సంవత్సరంలో హర్షిత ఇంగ్లీష్ మీడియం స్కూల్లో టీచర్‌గా చేరి 7వ నుండి 10వ తరగతి వరకు సోషల్ స్టడీస్ బోధించారు. తనకు మూడు నెలల జీతం చెల్లించకపోవడంతో ఆయన లోక్ అదాలత్‌ను ఆశ్రయించారు. ఆయన నెల జీతం 25 వేలు. తనకు మార్చి 2024 నుంచి మే వరకు (3 నెలలు) మొత్తం రూ.75వేలు జీతం చెల్లించలేదు. పలుమార్లు అడిగినా చెల్లించకపోవడంతో లోక్ అదాలత్‌లో పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై విచారణ జరిపిన అదాలత్ 10 శాతం వడ్డీతో కలిసి సుబ్బారాయుడుకు 75 వేల రూపాయలు చెల్లించాలని. దీనికి అదనంగా కోర్టు ఖర్చుల నిమిత్తం మరో 5 వేల రూపాయలను కూడా ఇవ్వాలని ఆదేశించింది. దీంతో ఇప్పుడు ఇతర ఉపాధ్యాయులు సైతం నందిగం రాణిపై తమ జీతాల కోసం న్యాయపోరాటానికి రెడీ అవుతున్నారు.

# తిరుపతి లడ్డుపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం



**చింతలపూడి ,మేజర్‌న్యూస్ :** తిరుపతి లడ్డు విషయంపై కూటమి ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నట్టు వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ కంభం విజయరాజు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ మోలుగుమాటి నీరజ, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు బొద్దు వెంకటేశ్వర్రావు,మండల వైస్ ప్రెసిడెంట్ తాండ్ర రవి, ఆతుకూరి సుబ్బారావు, కాటూరి ఏరియా,వెంప కృష్ణ, మిర్యాల దిలీప్, జిలాని, బండారు గోపి,కొత్తపల్లి మోహన్, బందెల ప్రకాశం,నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కోకో ధరల నిర్ణయ కమిటీలో రైతుల సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** కోకో గింజలకు ధరల పాలసీ కోసం గత సంవత్సర కాలంగా అనేక ఆందోళన,పోరాట కార్యక్రమాలు నిర్వహించిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కోకో ధరల నిర్ణయ కమిటీ నియమించి ఈనెల 9న సమావేశం నిర్వహిస్తోందని అయితే కమిటీలో కోకో రైతుల సంఘం ప్రతినిధులను కాకుండా ఆయిల్ పామ్,కోకో ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో ధర నిర్ణయ పాలసీపై సమావేశం నిర్వహించడం అభ్యంతరకరమని ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ ప్రకటించింది ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ ఒక ప్రకటన విడుదల చేశారు.ఆయిల్ పామ్, కోకో ప్రాసెసింగ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి కోకో గింజల ధరలు నిర్ణయిస్తారా అని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి గత సంవత్సర కాలంగా అనేక విజ్ఞప్తులు చేసిందని, ఫలితంగానే కోకో గింజల ధర నిర్ణయంపై పాలసీ కోసం రాష్ట్ర ప్రభుత్వం కమిటీ నియమించిందని పేర్కొన్నారు.కోకో గింజల ధర నిర్ణయంపై పాలసీ కోసం అధ్యయనం కూడా జరిగిందని ఇటీవల జరిగిన కోకో కాంక్లేవ్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కూడా ప్రకటించారని గుర్తు చేశారు.కోకో గింజల ధర పాలసీ కోసం కోకో రైతుల సంఘం పెద్ద ఎత్తున కృషి చేస్తే ధరల నిర్ణయ కమిటీలో సంఘం ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కోకో ధరల నిర్ణయం కమిటీ లోకి అన్ని జిల్లాల కోకో రైతుల సంఘం ప్రతినిధులకు కూడా ప్రాతినిధ్యం కల్పించి ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు.

# వెంకన్న సన్నిధిలో సూర్య బ్యూరో సతీష్ పూజలు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా వీరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని ఆదివారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల బ్యూరో కొమ్మన సతీష్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి విశిష్టత గురించి తెలియజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

# కేర్ సెంటర్ ,వృద్ధాశ్రమ భవనానికి శంకుస్థాపన





**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 18 వ డివిజన్ వంగాయగూడెంలో కల్వరి స్వస్థత ప్రార్థన మందిరం వారి కేర్ సెంటర్, వృద్ధుల ఆశ్రమం శంకుస్థాపన,భూమిపూజ ఆదివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు,మున్సిపల్ కో- ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ నిత్యం మంచి కార్యక్రమాలతో పాస్టర్ సుధాకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు వెలకట్టలేనిది.. వారికి మనస్ఫూర్తిగా అభినందనలు.

ఈ వృద్ధాశ్రమం ఏర్పాటుకు జనసేన పార్టీ తరుపున పూర్తి సహకారం అందజేస్తామన్నారు.. కార్యక్రమంలో కార్పొరేటర్ పాము శామ్యూల్,స్థానిక 18వ డివిజన్ జనసేన ఇంచార్జ్ పల్లి విజయ్, టిడిపి కో ఇంచార్జీ రాధమ్మ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పెద్దాద రమణ తదితరులు, పలువురు మత పెద్దలు, దైవజనులు పాల్గొన్నారు..

# గొపన్నపాలెం ఫీడర్‌లో విద్యుత్ కు అంతరాయం

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి సెక్షన్ లో 33/11 కేవీ పెదవేగి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ఆర్‌డిఎస్ఎస్ వర్క్ నిమిత్తం 11కేవీ గొపన్నపాలెం ఫీడర్ ,11 కేవీ బయో టెక్ ఫీడర్లకు ఈ నెల 9వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగును, కనుక పెదవేగి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఉన్న లక్ష్మీపురం , దిబ్బగూడెం , వీరంపాలెం , గుమ్మడికుంట గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుననీ,విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా కోరుచున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్తు రైతు సోదరులకు 11కేవీ గోపన్నపాలెం ఫీడర్ తెల్లవారుజామున 4 గంటలు నుండి 10గంటలు ,మధ్యాహ్నం 3గంటలు నుంచి సాయంత్రం 6గంటల వరకు 2గ్రూపులుగా ఇవ్వబడును మిగతా వారికి ఎటువంటి అంతరాయం కలగదన్నారు.

# బాల్య వివాహ రహిత జిల్లాగా ఏలూరు తయారు చేద్దాం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరంలో ఉన్న అమలోద్భవి మాత కెథడ్రల్ చర్చి ఆవరణంలో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాల్య వివాహ విముక్తి రథంనీ చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ (క్రాఫ్) జిల్లా చైల్డ్ మ్యారేజ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆర్. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. క్రాఫ్ రూపొందించిన బాల్య వివాహ విముక్తి రథంనీ కదలిక్ చర్చ్ ఆవరణములో బాల్య వివాహ వ్యతిరేకతపై రామ మద్దతు ప్రకటిస్తూ రెవరెండ్ ఫాదర్.పి బాల,కెథడ్రల్ విచారణ కర్తలు రెవరెండ్ ఫాదర్ ఐ.మైఖేల్ తమ మద్దతు ప్రకటిస్తూ సంతకం చేశారు.మైఖల్ ఫాదర్ మాట్లాడుతూ మాట్లాడుతూ బాల్య వివాహం చట్టా రీత్యా నేరం,బాల్య దశలో బాల బాలికలు వారి హక్కును కోల్పోకుండా మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ప్రజలకు సూచించారు. .నేను చర్చిలో పెళ్లి చేయాలంటే బాలికకు 18 సంవత్సరాలు నిండి ఉండాలి, బాలుడికి 21 సంవత్సరాలు నిండి ఉండాలి,బాలిక బాలుడు వద్దనుండి చదివిన స్టడీ సర్టిఫికెట్, టెన్త్ క్లాస్ మార్క్ లిస్ట్ లో ఉన్న వయస్సు బట్టి వివాహం చేయడానికి వయసును నిర్ధారణ చేసి, ఆ వివాహనికి వారి ఇరువురు ఆ వివాహానికి అర్హులైతేనే వివాహం చేస్తాము అన్నారు.క్రాఫ్ట్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్. వినోద్ కుమార్ మాట్లాడుతూ నగరంలో,గ్రామీణ ప్రాంతాలలో ఎవరికైనా బాల్య వివాహం జరుగు తున్నట్లయితే వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికారులకు, లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు, 112, 100 కి సమాచారాన్ని అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మత విశ్వాసులు, సంఘస్తులు ఫాదర్. బాలరాజు,దోమతోటి అబ్రహం మాస్టర్,రత్నరాజు, ప్రేమవాణి, విజయ మాస్టర్ , క్రాఫ్ సి.ఎస్.డబ్ల్యు జి.రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# నేడు పశువుల ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహణ

**– రైతులు సద్వినియోగం చేసుకోవాలి : డా. సాయి బుచ్చారావు వెల్లడి**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** జిల్లా పశుగణ సంస్థ పెంటపాడు వారి ఆధ్వర్యంలో సోమవారం కామయ్యపాలెంలో ఫెర్టిలిటీ క్యాంప్ నిర్వహిస్తున్నామని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఎం సాయి బుచ్చారావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రకటనలో పేర్కొంటూ ఈ క్యాంప్‌లో పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత నట్టల నివారణ మందులువ్యాధి నివారణ టీకాల పశు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు అదేవిధంగా, లేగదూ దల తో ప్రత్యేక ర్యాలీ నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న అన్ని దూడలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయబడును.ఈ కార్యక్రమానికి ఈవో,డివిల్దిఏ పెంటపాడు డా. డి.ఎం.నాయక్ హాజరు కానున్నారు. పాడి రైతులందరు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పేకాట శిబిరంపై దాడి - ఏడుగురు అరెస్ట్

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నగరంలోని 2వ పట్టణ పరిధిలో అభిలాష లాడ్జి సమీపంలో పేకాట శిబిరంపై టూ టౌన్ ఎస్ఐ సిబ్బందితో కలిసి ఆదివారం సాయంత్రం దాడి చేశారు.

ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేశారు.వారి వద్ద నుండి రూ.5,790 రూపాయలను సీజ్ చేశారు. అనంతరం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# నేడు యధావిధిగా పిజిఆర్ఎస్

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈనెల 9వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన నిర్వహించనున్న 3వ మంత్రులు,కార్యదర్శుల సదస్సుకు జిల్లా కలెక్టర్లు,ఎస్పీలు ,ఇతర జిల్లా అధికారులు వర్చువల్ విధానంలో హాజరు కావాల్సి ఉన్నందున,ఈ నెల 9న సోమవారం ఏలూరు కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో జరగనున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి,వివిధ శాఖలకు చెందిన ద్వితీయ శ్రేణి అధికారులు పాల్గొంటారని జిల్లా రెవిన్యూ ధికారి వి. విశ్వేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 1100 కాల్ సెంటర్ సేవలను ప్రజలు విస్తృతంగా వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమస్యలు, ఫిర్యాదులను 1100 కాల్ సెంటర్ ద్వారా నమోదు చేయవచ్చని, పరిష్కార స్థాయి తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి - కుమార్తెకు గాయాలు

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పోలవరం మండలం గూటాల గ్రామానికి చెందిన నున్న రాంబాబు (50) అనే వ్యక్తి అతని కుమార్తె కుందనతో కలిసి ద్విచక్ర వాహనంపై ఆదివారం పెదవేగి వైపు వస్తున్నాడు.

పెదవేగి మండలం చక్రాయగూడెం గ్రామంలోని పెట్రోల్ బంకు సమీపంలో ఆగి ఉన్న లారీ వెనుక భాగంలో ఢీకొన్నాడు. అతను అక్కడికక్కడ మృతి చెందాడు.

అతని కుమార్తె తీవ్ర గాయాల పాలు కాగా ఆమెను చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు.

పెదవేగి పోలీసులు కేసు నమోదు చేశారు.

# బీసీ సింహగర్జన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** ఈనెల 22వ తేదీన మంగళగిరిలో జరగనున్న చారిత్రక "బీసీ సింహ గర్జన" మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను పిఠాపురం బీసీవై పార్టీ కన్వీనర్ శీరం శ్రీనివాసు, ఆంధ్రప్రదేశ్ బీసీవై పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు అత్తిలి రాజు చేతుల మీదుగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని బీసీ రైతులు, బీసీ యువకులను పెద్ద ఎత్తున కలుసుకుని, బీసీలపై జరుగుతున్న అన్యాయాలు, మోసపూరిత రాజకీయాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈనెల 22న జరిగే బీసీ సింహ గర్జన మహాసభకు పల్లెల నుంచి ప్రజలు వేలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఇది సభ కాదని, బీసీ అణచివేతకు వ్యతిరేకంగా జరిగే ప్రజా విస్ఫోటనమని, ఇది పిలుపు కాదని రామచంద్రన్న నాయకత్వంలో పోరాటానికి ముహూర్తమన్నారు. ఈ కార్యక్రమంలో బిసివై పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని వెంటనే పూర్తి చేయాలి

**– సుందరయ్య కాలనీ అభివృద్ధి కమిటీ డిమాండ్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 19 డివిజన్ సుందరయ్య కాలనీ సచివాలయం పక్కనగల అసంపూర్తిగా నిర్మాణం మధ్యలో వదిలేసిన పట్టణ ఆరోగ్య కేంద్రంను వెంటనే పూర్తి చేయాలని సుందరయ్య కాలనీ అభివృద్ధి కమిటీ సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సుందరయ్య కాలనీ పక్కనే వెంకటాపురం 5 వ సచివాలయం వద్ద నిర్మాణం మధ్యలో ఆపు చేసిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తేవాలని సుందరయ్య కాలని అభివృద్ధి కమిటీ సమావేశం మున్సిపల్ అధికారులను,ప్రభుత్వాన్ని కోరింది. వెంకటాపురం 5వ సచివాలయం పరిధిలో దాదాపు 12 కాలనీలు 10 వేలకు పైగా ప్రజానీకం నివసిస్తున్నారని, 10 వేల మంది ప్రజలకు ఉపయోగపడే పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని అసంపూర్తిగా వదిలివేయడం శోచనీయమని సమావేశం అభిప్రాయపడింది.19వ డివిజన్లో ఎక్కువ భాగం ప్రజానీకం చేతి వృత్తుల వారు,ఆటో,హమాలి కార్మికులు,తాపీ కార్మికులు,పేద ప్రజానీకం నివసిస్తున్నారని సమావేశం తెలిపింది.డివిజన్ ప్రజానీకానికి ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేదని సమావేశం తెలియజేసింది. అత్యవసర పరిస్థితుల్లో కనీసం ప్రాథమిక చికిత్స చేయించుకునేందుకు కూడా వైద్య సేవలు అందుబాటులో లేవని సమావేశం తెలిపింది. ఈ సమావేశంలో సుందరయ్య కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు బి.సోమయ్య పాల్గొని మాట్లాడారు. కాలనీకి మౌలిక వసతులు కల్పించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పైపులైను, రోడ్ల నిర్మాణం చేయాలని, కాలనీకి గోదావరి జలాలు సరఫరా చేయాలని ఆయన మున్సిపల్ అధికారులను కోరారు. ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ సభ్యులు కస్పా రాము,గండికోట అంజన,సాడి చంద్రరావు,ఎం.రమణమ్మ, వెలివెల వెంకన్న, కే.వాసు, కోదాటి రాజేష్,తీట్ల వెంకటేశ్వర రావు, టి. ఆదినారాయణ, గుంజే వెంకన్న,వి.ఏసు, చల్లా వెంకన్న, కే. విజయలక్ష్మి, ఎం.గౌరీ, పిన్నింటి కాంతమ్మ, ఎం. దుర్గారావు తదితరులు పాల్గొని మాట్లాడారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజెపి నేతల అవగాహన



**కుక్కునూరు,మేజర్ న్యూస్ :** కుక్కునూరు గ్రామంలో ధార్మిక సెల్ శాఖ కో-కన్వీనర్ వాడపల్లి లక్ష్మణ చార్యులు నివాసంలో బీజేపీ నాయకుల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి జంగారెడ్డిగూడెం జిల్లా యువ మోర్చ నాయకులు సురేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యువతకు అందిస్తున్న వివిధ సంక్షేమ,అభివృద్ధి పథకాలపై యువకులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో యువత మధ్యకు తీసుకువెళ్లి,వాటి ప్రయోజనాలు ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు.ఈ సమావేశంలో తూము వెంకన్న,ప్రధాన కార్యదర్శి రామాచారి,కార్యదర్శి మణికంఠ, ఉపాధ్యక్షుడు కృష్ణార్జునరావు,ఉపాధ్యకులు శేషగిరి యాదవ్. తదితరులు పాల్గొన్నారు

# గురుకుల పాఠశాలలో అడ్మిషన్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలకు సంబంధించి 2026-27 విద్యా సంవత్సరానికి ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ టి.గంగాభవాని ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతికి 80 సీట్లు, ఇంటర్మీడియట్ కు 80 సీట్లు ఖాళీగా ఉన్నాయని,ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 19 లోగా గురుకుల ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన హరనాథ్‌కు అభినందనలు



**విజయవాడ/ఏలూరు,మేజర్ న్యూస్ :** విజయవాడ ఎన్జీవో హోం లో జరిగిన రాష్ట్ర ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఎన్నికల కార్యక్రమంలో ఏలూరు జిల్లా నుంచి ఏలూరు పే అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ లో జూనియర్ పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఆర్ ఎస్ హరనాథ్‌ని విద్యాసాగర్ ప్యానెల్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు లు హరనాథ్ ని అభినందించారు.

# తైక్వాండో విజేత పిఠాపురం

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ఆర్ఆర్‌బిహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్రస్థాయి ఓపెన్ తైక్వాండో బాల బాలికల పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పిఠాపురం విజేతగా నిలిచింది. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి 250 మంది బాలబాలి కలు పాల్గొన్నారు. ఈ పోటీలను పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్‌విఎస్ఎన్ వర్మ ప్రారంభించి అనంతరం బహుమతీ ప్రధానం చేశారు. ఈ పోటీలలో పిఠాపురం తైక్వాండో క్రీడాకారులు మొదటి స్థానం సాధించారు. రెండో స్థానంలో అమలాపురం, మూడో స్థానంలో వైయస్సార్ కడప జిల్లా, నాలుగో స్థానంలో విజయనగరం, జిల్లా తైక్వాండో క్రీడాకారులు నిలిచారని పోటీల నిర్వహణ కార్యదర్శి పి.లక్ష్మణరావు తెలిపారు.

# జనసేవయే - జనార్ధనసేవకు మారుపేరు ఎమ్మెల్యే బడేటి





**ఏలూరు,మేజర్ న్యూస్ :** జనసేవయే - జనార్ధనసేవ అనే నినాదానికి నిలువుటద్దంలా నిలుస్తూ, దాతృత్వంతో చిరంతనంగా గుర్తుండిపోయే సేవాకార్యక్రమాలను నిరంతరాయంగా, ఆదర్శవంతంగా నిర్వహించడ మెంతో అభినందనీయమని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. సేవలో పునీతమైన ఉదాత్తతే ఎల్లప్పుడూ గుర్తుండిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రాజకీయాల్లోనే కాకుండా సేవా రంగంలోనూ తనదైన ముద్రవేస్తోన్న తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి పుట్టినరోజును పురస్కరించుకుని మొదటి కార్యక్రమంలో భాగంగా పత్తేబాదలోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో అమ్మనాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని,సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళారు.తొలుత ట్రస్ట్ సభ్యులు, వృద్ధులు, నిరాశ్రయుల మధ్య నిరాడంబరంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే చంటి వారితో కాసేపు ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్వయంగా వృద్ధులకు, నిరాశ్రయులకు భోజ నాలను వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తానిచ్చిన సేవా స్ఫూర్తి నినాదాన్ని అందిపుచ్చుకుని దాతృత్వంతో ముందుకు రావడం అభినందనీయమన్నారు. కష్టాల్లో ఉన్నవారికి అందించే చిన్న సాయం వారి జీవితాల్లో పెద్ద మార్పును తెస్తుందని వెల్లడించారు. అలాగే అమ్మనాన్న ట్రస్ట్ చేస్తోన్న ఇటువంటి కార్యక్రమాలు సమాజానికి అవసరం, ఆదర్శమని బడేటి చంటి కొనియాడారు. అనంతరం అమ్మనాన్న చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మారం అను,ట్రస్ట్ సభ్యులు మారం జైసూర్య,విజయ్ వర్మ,లాయర్ సురేష్, గొన్నాబత్తుల నాగేశ్వరరావు,కొండ్రెడ్డి వాసు, మాస్టారు శ్రీను,తోట శ్రీనివాస్, మెరుగు నాగార్జున, సత్యనారాయణ,గోల్డ్ వాసు,ఆర్కే రామ కృష్ణ,మల్లిపూడి రాజ,కాసా ప్రసాద్,రంబ శ్రీను కాక్రోల్ గణేష్, తదితరులు ఎమ్మెల్యే బడేటి చంటికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

# గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ చే వృద్ధాశ్రమాలకు బియ్యం పంపిణీ



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ త్రికళ ఆధ్వర్యంలో నెలవారి బియ్యం పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఇందులో భాగంగా పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమానికి 200 కేజీలు లార్డ్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హోమ్ కి 150 కేజీలు అలాగే నిడదవోలు లెప్రసీ కాలనీ వారికి 300 కేజీలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టీ చెన్న జనార్ధనరావు మాట్లాడుతూ నెలవారి బియ్యం పంపిణీ వృద్ధాశ్రమాలకు అందజేస్తున్నామని,వారి అవసరాలు ఉంటే అవి తీరుస్తూ పండుగ సమయానికి వారితో కలిసి స్వాభిమాన్ విద్యార్థులతో ,వృద్ధులతో కలిసి గడపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతినెలా దాతగా వాణి సహాయం అందిస్తున్నారని, వాణికి అలాగే మిగతా కార్యక్రమాలకి ఆర్థిక సహకారం అందిస్తున్న దాతలు అందరికీ కూడా జనార్ధన్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మాజీ మాట్లాడుతూ ఈ బియ్యం వితరణ కాకుండా సమాజంలో పేద విద్యార్థులకు ఒంటరి మహిళలకు వృద్ధులకు అనేక ఆర్థిక సహాయ కార్యక్రమాలు ఫౌండర్ త్రికళ ఆధ్వర్యంలో నిర్వహించడం,చాలా మంచి కార్యక్రమాలు చేయడం సమాజానికి మేలు చేస్తాయని తలిపారు. ఆశ్రమ నిర్వాహకులు కేశవ మాట్లాడుతూ ప్రతినెల ఈ బియ్యం పంపిణీ కార్యక్రమం చేసిన దాతలు అందరికీ వాణికి త్రికళకి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# చిరస్మరణీయులు ఈడ్పుగంటి సుందరయ్య

**- బలివే బ్రిడ్జికి ఆయన పేరు**
**: విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే చింతమనేని**



**పెదవేగి,మేజర్ న్యూస్ :** విజయరాయి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ ఈడుపుగంటి సుందరయ్య విగ్రహావిష్కరించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. ఆదివారం ఉదయం నడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బలివే బ్రిడ్జి వద్ద అత్యంత ఘనంగా నిర్వహించారు.సుందరయ్యతో తమకున్న జ్ఞాపకాలను నాయకులు, కుటుంబ సభ్యులు మరోసారి గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే చింతమనేని మాట్లాడుతూ "కమ్యూనిస్టు పార్టీ నాయకులైన పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఈడుపుగంటి నాగభూషణంకి సుందరయ్య అనే పేరు నామకరణం చేశారని, అదే స్ఫూర్తితో ఈడుపుగంటి సుందరయ్య కూడా ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయేలా జీవించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులుగా, విజయరాయి గ్రామ ఉపసర్పంచ్ గా, విజయరాయి సొసైటీ చైర్మన్ గా ఆయన నిర్వహించిన ప్రతి బాధ్యతలను నీతి నిబద్ధతతో పనిచేసి ఆ పదవులకు సైతం మరింత గౌరవం తెచ్చిన వ్యక్తి ఈడ్పుగంటి సుందరయ్యని తెలిపారు.. సుందరయ్యతో తనకు మూడు దశాబ్దాలపైగా ఎంతో అనుబంధం ఉందని, రాజకీయంగా పార్టీ పరంగానే కాకుండా తనతో ఎంతో వ్యక్తిగత సాన్నిహిత్యం కలిగిన వ్యక్తి సుందరయ్యని అటువంటి మహనీయుని విగ్రహాన్ని,ఆయన పేరుతో నిర్మించిన సుందరయ్య ఘాటు ను ఆవిష్కరించే సదవకాశం తనకు దక్కడం ఎంతో గర్వకారణంగా భావిస్తున్నానని, ప్రజలందరి కోరిక మేరకు త్వరలోనే బలివే బ్రిడ్జికు సుందరయ్య వారిదిగా నామకరణం చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సుందరయ్య సతీమణి ఈడుపుగంటి లక్ష్మీ సుందరయ్య, ఆయన కుమారుడు టిడిపి నాయకులు ఈడుపుగంటి గిరిబాబు, దెందులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామసీత, బిజెపి జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, విజయరాయి సొసైటీ చైర్మన్ బొప్పన సుధా, జిల్లా పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పలపాటి రాంప్రసాద్ ,పెదవేగి సొసైటీ చైర్మన్ తాత సత్యనారాయణ,మండల పార్టీల అధ్యక్షులు ఈడ్పుగంటి అనిల్ , నంబూరు నాగరాజు, మరడాని రవి సహా పలువురు ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్

**- 20 నెలల పాలనలో రూ.1547 కోట్లు అభివృద్ధి - సంక్షేమం**



**తణుకు,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన 20 నెలల కాలంలోనే సూపర్ సిక్స్ పథకాలు పేరుతో ప్రభుత్వం ఎన్నో విజయాలు సాధించి సూపర్ హిట్‌గా నిలిచిందని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలు సైతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని అన్నారు. ముఖ్యంగా తల్లికి వందనం పేరుతో తణుకు నియోజకవర్గంలో 45,105 మంది పిల్లలకు రూ. 67.65 కోట్లు సాయం అందించామన్నారు. తణుకు పట్టణానికి గోదావరి తాగునీటి సరఫరా వాటర్ గ్రిడ పథకానికి రూ.118 కోట్లు మంజూరయ్యాయన్నారు.

## కోడి పందాల స్థావరంపై దాడి - 14 మంది అరెస్టు

**లింగపాలెంమేజర్ న్యూస్ :** లింగపాలెం మండలం మెట్ట గొల్లగూడెంలో కోడి పందాలు స్థావరం పై చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో,ధర్మాజీగూడెం ఎస్ ఐ వెం కన్న, వారి సిబ్బందితో మెరుపు దాడి చేసి,14 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.వారివద్ద రూ.27,150ల నగదు,రెండు కోడిపుంజులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

## నిప్పు - ప్రజల ఊపిరికి ముప్పు !

**- వెలగలేరు పంచాయతీలో అక్రమ చెత్త దహనం**



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :** వెలగలేరు గ్రామపంచాయతీ పరిధిలో చెత్త నిర్వహణ అస్తవ్యస్తంగా మారి ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారింది. గ్రామంలో సేకరించిన చెత్తను సంపద తయారీ కేంద్రాలకు తరలించాల్సి ఉండగా, నిబంధనలకు విరుద్ధంగా స్మశాన వాటికలో అక్రమంగా డంపింగ్ చేసి నిప్పు పెడుతున్న ఘటనలు నిత్యకృత్యంగా మారాయి.చెత్త దహనం వల్ల వెలువడుతున్న ఘాటైన పొగతో దుమ్ముల పుంతతో పాటు వెలగలేరు గ్రామ ప్రజలు తీవ్రంగా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అదే మార్గంలో నిత్యం ప్రయాణించే సత్యవరం, కొయ్యేడుపాడు గ్రామాల ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనావాసాల పరిసరాలు పూర్తిగా పొగమయంగా మారడంతో రోజువారీ పనులు చేయలేని దయనీయ పరిస్థితి నెలకొంది.ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా,ఆయన నిమ్మకు నిరత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ చెత్తను దహనం చేయడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగి, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారి ఆరోగ్యం ప్రమాదంలో పడుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెత్తను సంపద కేంద్రాలకు తరలించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, అక్రమ చెత్త దహనానికి పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.